# వార్షిక లెక్కలు - ఆధ్యాత్మిక ఖాతాలు



# వార్షిక లెక్కలు –
# ఆధ్యాత్మిక ఖాతాలు

**(R3000)**

# YEARLY RECKONINGS
## – SPIRITUAL ACCOUNTS

*English version :*

*Reprint Article - R3000*

*Telugu Translated by :*

*www.foodfornewcreature.com*

**"యెహోవా నా దేవా, నీవు మా యెడల జరిగించిన ఆశ్చర్యక్రియలును మా యెడల నీకున్న తలంపులును బహు విస్తారములు. వాటిని వివరించి చెప్పెదననుకొంటినా అవి లెక్కకు మించియున్నవి నీకు సాటియైన వాడొకడును లేడు." —కీర్తన 40:5.**

వ్యాపారవేత్తలు తమ ఖాతాలలో ఖచ్చితత్వాన్ని సాధించడానికి ఎంతో ఖర్చు చేస్తారు. తమ వ్యాపారంలో ఏ అంశాల వల్ల లాభం వస్తోంది, దేని వల్ల నష్టం వస్తోంది అని యజమానులు ఖచ్చితంగా తెలుసుకోవడానికి వీలుగా ఖాతా పుస్తక నిర్వహణ (book keeping) వివరాల కోసం ప్రతి ఏటా లక్షల డాలర్లు ఖర్చు చేస్తున్నారు—లాభదాయకమైన విభాగాలను పెంచుకోవాలని మరియు నష్ట-దాయకమైన వాటిని సరిదిద్దుకోవాలనేదే దీని ఉద్దేశ్యం. ఇది అందరూ అంగీకరించే జ్ఞానయుక్తమైన పద్ధతి.




**తాత్కాలిక సంపదను మరియు దాని గౌరవాలను కోరుకునే వారి పరిస్థితే ఇలా ఉంటే, ఆధ్యాత్మిక విషయాలకు సంబంధించి మనం ఇంకెంత జాగ్రత్తగా లెక్కలు చూసుకోవాలి!**

ప్రభువు ప్రజలమైన మనం కేవలం కొన్ని సంవత్సరాలు మాత్రమే ఉండి, ఆపై సమాధి వద్ద లేదా అంతకంటే ముందే వదిలివేయవలసిన సంపద కోసం వెతకడం లేదు; మనం నశించిపోని, దొంగలు పడలేని పరలోక ధనం కోసం వెతుకుతున్నాము. అంతకంటే ఎక్కువగా, పరలోక ధనంతో పాటు మనం నిశ్చయంగా పరలోక ఘనతలను మరియు మహిమలను కూడా కోరుకుంటున్నాము—అంటే వెయ్యేండ్ల పరిపాలనలో రాజులకు రాజు మరియు ప్రభువులకు ప్రభువుతో కలిసి ఉమ్మడి వారసులుగా ఉండటాన్ని, మరియు భూమిపై ఉన్న అన్ని కుటుంబాలకు వాగ్దానం చేయబడిన ఆశీర్వాదాలకు సంబంధించిన మహిమాన్వితమైన అవకాశాలను పొందుకోవాలని ఆశిస్తున్నాము.


మన విమోచకుని బలికి సంబంధించిన చిహ్నాలను, అలాగే ఆయనతో కలిసి మనము పాలుపంచుకొన్న విషయాన్ని చివరిసారిగా కలిసి విరిచి పంచుకున్నప్పటి దినం నుండి గడిచిన ఈ సంవత్సరమంతటికి సంబంధించి మన ఆత్మీయ ఖాతాలు ఎలా ఉన్నాయో పరిశీలించుకుందాము. ఈ సంవత్సరపు అనుభవాలు మనల్ని ప్రభువుకు దగ్గర చేశాయా లేదా ఆయన ప్రేమ మరియు సహవాసం నుండి, ఆయన



శరీరంలోని తోటి అవయవాల సహవాసం నుండి మనల్ని ఏమైనా దూరం చేశాయా అని గమనిద్దాము. ప్రతి సంవత్సరం మన హృదయ ఉద్దేశాలలోనే కాక, మన జీవిత ప్రవర్తనలో కూడా మనం ప్రభువుకు మరింత దగ్గరగా ఉండాలి—(అదే) పరిపూర్ణ ప్రమాణానికి దగ్గరగా ఉండాలి. మనం ఆత్మ ఫలాలలో (graces of the spirit) అభివృద్ధి చెందుతూ, ప్రభువును మరియు ఆయన అద్భుతమైన ప్రణాళికను అర్థం చేసుకోవడంలో మరియు అభినందించడంలో కూడా ఎదుగుతూ ఉండాలి.

ప్రతి పాఠకుడు తన పరిస్థితిని మనస్సాక్షిగా పరిశీలించుకున్నప్పుడు, గత సంవత్సరంతో పోలిస్తే స్థితి అనుకూలంగా ఉన్నా లేదా ప్రతికూలంగా ఉన్నా, దేవుని కృప వల్లనే మనం ఇలా ఉన్నామని మరియు ఈ స్థితిలో ఉన్నామని దేవునికి కృతజ్ఞతలు చెప్పగలరని మేము విశ్వసిస్తున్నాము; శరీర సంబంధమైన వాటి కోసం కాకుండా, ఆత్మ సంబంధమైన వాటి కోసం పోరాడే హృదయాలతో మనం ఇంకా ఆయన వారముగానే ఉన్నాము. ఎవరైనా కొంత వెనుకకు తగ్గి ఉంటే, పరిస్థితి ఇంతకంటే అధ్వాన్నంగా లేనందుకు, మీరు ఆయన చేతిని పూర్తిగా

వదిలివేయలేనందుకు మరియు ఆయన వాక్యంలోని అత్యున్నతమైన మరియు విలువైన వాగ్దానాలలో (exceeding great and precious promises of his Word) మీ వాటాను వదులుకోనందుకు ప్రభువుకు కృతజ్ఞతలు తెలపండి.



ఈ లెక్కల పరిశీలన మరియు ఖాతాల సమీక్ష దినము, వారిని ప్రభువు పక్షాన ఉండాలని ఆశపడేలా చేసినందుకు మరియు రాబోయే సంవత్సరంలో మెరుగైన నమోదును కలిగి ఉండాలని కోరుకునేలా చేసినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపుదాము. మన పాఠ్యభాగాన్ని కలిసి చూద్దాము మరియు ప్రవక్త వ్యక్తం చేసిన భావంతో మనం హృదయపూర్వకముగా ఏకీభవించగలమో లేదో చూద్దాము. ఆయన ఈ విషయాన్ని రెండు భాగాలుగా విభజించారు.

- **(1) దేవుడు ఇప్పటికే చేసిన లేదా నెరవేర్చిన ఆయన అద్భుతమైన కృపా కార్యాల కోసం కృతజ్ఞతలు తెలుపుట; మరియు**
- **(2) ఇంకా నెరవేరని, మన పట్ల ఆయనకున్న తలంపులు, ఆయన ప్రణాళికలు మరియు ఉద్దేశాల కోసం కృతజ్ఞతలు తెలుపుట; అవి మన విశ్వాసమనే చేతులతో ఆయన వాగ్దానాల ద్వారా మనం పట్టుకున్నాము.**

దేవుడు ఇప్పటికే మన కోసం చేసిన వాటిని వెనక్కి తిరిగి చూస్తే, ప్రవక్త వీటిలో కొన్నింటిని ఇలా నిర్వచించారు: **"నాశనకరమైన గుంటలో నుండియు జిగట గల దొంగ ఊబిలో నుండియు ఆయన నన్ను పైకెత్తెను [R3000 : పేజీ 132] నా పాదములు బండ మీద నిలిపి నా అడుగులు స్థిరపరచెను."** (2వ వచనం). మనం దీనిని హృదయపూర్వకంగా మనకు అన్వయించుకోగలిగితే, అది ఎంతటి కృతజ్ఞతకు కారణమవుతుందో. మన చుట్టూ చూస్తే, లోకమంతా దుష్టునిలో పడి ఉండి, దేవుడు లేకుండా మరియు నిజమైన నిరీక్షణ లేకుండా కేవలం అస్పష్టమైన భావాలతో ఉండటం చూస్తాము—మరియు మనం వెనక్కి తిరిగి చూస్తే, ప్రభువు మనల్ని ఖండన లేదా శిక్ష మరియు పాపం అనే భయంకరమైన గుంట నుండి

ఎలా విడిపించాడో, ఆయన మనపై ఎలా కనికరం చూపి మనల్ని రక్షించాడో, మరియు క్రీస్తు మరియు ఆయన విమోచన కార్యం అనే బండ పునాది మీద మన విశ్వాస పాదాలను ఎలా నిలిపాడో చూసినప్పుడు, మనం ఆయనకు కృతజ్ఞతలు చెల్లిస్తూ ఆయన కనికరాలను అంతటా చాటి చెప్పవచ్చు. వెనక్కి తిరిగి చూస్తే, మన రక్షకుడిని మరియు మన దేవుడిని ఎంచుకున్న ఆ సంతోషకరమైన రోజు నుండి మన అడుగులు స్థిరపరచబడ్డాయని—మన ప్రయాణం ఇక ఎంతమాత్రం అస్థిరంగా లేదని మనం చూడవచ్చు. అక్కడే మనకు ఒక స్థిరమైన ఉద్దేశ్యం దొరికింది, ఇది రకరకాల మానవ తత్వశాస్త్రాలు మరియు ఊహాగానాలనే గాలికి అటు ఇటు కొట్టుమిట్టాడకుండా మనల్ని కాపాడింది. దేవుడు ఇప్పటికే మన కోసం చేసిన ఈ కార్యానికి ఆయనను స్తుతిద్దాము!

అందుకే ప్రవక్త **[R3001 : పేజీ 132]** కొనసాగిస్తూ చెప్పినట్లు, **" తనకు స్తోత్రరూపమగు క్రొత్త గీతమును మన దేవుడు నా నోట నుంచెను"** అని మనం గ్రహిస్తాము. ఆ క్రొత్త గీతం అనుమానం లేదా భయంతో కూడినది కాదు, పాపుల వేదనను గురించినది కాదు; అది దేవుని నీతి, కనికరం మరియు ప్రేమ గురించిన గీతం—ప్రతి స్వరంలో హేతుబద్ధమైన (reasonable) మరియు సామరస్యపూర్వకమైన (harmonious) పాట అది. దేవునికి కృతజ్ఞతలు! అది మనకు నూతన జీవాన్ని ఇచ్చింది; జీవితంలో నూతన ఆనందాన్ని, అలాగే మన కోసమే కాక ఇతరుల కోసం కూడా కొత్త ఆకాంక్షలను లేదా ఆశలను మరియు కొత్త నిరీక్షణలను తెచ్చింది. ఆయన చేతుల నుండి మనం ఇప్పటికే పొందిన ఆశీర్వాదాలకు—ఆయన మన కోసం ఇప్పటికే చేసిన కార్యాలకు మనం ఎప్పటికీ తగినంత కృతజ్ఞతలు తెలుపలేము.


అయినప్పటికీ, మనం ఇప్పటికే ప్రభువు అనుగ్రహం వల్ల

పొందుతున్న ఆశీర్వాదాలు, ఆయనను ప్రేమించే వారి కోసం దాచి ఉంచిన దీవెనలకు కేవలం ఒక రుచి (ముందస్తు సూచన) మాత్రమే అని మనకు హామీ ఇవ్వబడింది—అవి కన్ను చూడనివి, చెవి విననివి, మనుష్య హృదయానికి గోచరం కానివి, కానీ దేవుడు ప్రేమతో ప్రకటించినవి, వీటిని మనం విశ్వాసం ద్వారా గ్రహిస్తాము, విశ్వాసులకు వాగ్దానం చేయబడిన మహిమ, ఘనత మరియు అమరత్వాన్ని ఇప్పుడు అద్దంలో చూసినట్లు అస్పష్టంగా చూస్తున్నాము. మన దగ్గర ఇప్పుడు ఉన్నవి వాస్తవాల కంటే ఎక్కువగా – వాగ్దానాలు మరియు నిరీక్షణలు. ప్రస్తుత అనుభవాలు మన ఓదార్పుకు ఆరంభం మాత్రమే కాబట్టి, దేవుని అనుగ్రహాల సంఖ్యను లెక్కించడం లేదా గణించడం సాధ్యం కాదని మనం ప్రవక్తతో ఏకీభవిస్తాము. మనం ఆయనకు అపారంగా రుణపడి ఉన్నాము; ఆ రుణాన్ని మనం ఎప్పటికీ తీర్చుకోలేము. కానీ, మనం ఆయన పిల్లలము; ఆయన మనకు వీటిని ఇవ్వడానికి ఇష్టపడుతున్నాడు మరియు ప్రతి (బదులు) గా ఆయన కోరేది ఏమిటంటే, మన కృతజ్ఞతను చాటేలా మరియు మనం నిజంగా ఆయన ఆత్మ ద్వారా జన్మించిన ఆయన సంతానమని నిరూపించుకునేలా ఆయన పట్ల ప్రవర్తించాలి.

మన ప్రస్తుత ఆస్తుల లెక్కింపును మరియు సంవత్సరపు లెక్కలను సరిచూడటంలోనూ (balancing) కొనసాగిద్దాము; కేవలం సాధారణ విషయాలలోనే మనం సంతృప్తి చెందకూడదు. సంవత్సరంలో పొందిన విశేషాధికారాలను మరియు దయలను, వాటిని మనం ఉపయోగించుకున్న విధానాన్ని మరియు వాటి ద్వారా మనం పొందిన ఆశీర్వాదాలను వెనక్కి తిరిగి చూసుకుంటూ నిశితంగా పరిశీలిద్దాము (retrospectively scrutinize).



- **మన అనుదిన ప్రయాణంలోని ఏ అంశాలు మనకు ఎంతగా సహాయపడ్డాయో,**
- **మరియు ఏవి ఏ మేరకు మన ఆధ్యాత్మిక ప్రగతిని మందగింపజేశాయో,**
- **ప్రభువుతో మన సహవాసానికి అడ్డంకిగా మారాయో,**
- **మన ముందు ఉంచబడిన సువార్త పందెంలో ఓపికతో లేదా ఉత్తమ ఫలితాలతో మనం పరుగెత్తకుండా నిరోధించాయో మనం జాగ్రత్తగా గమనిద్దాము.**




ఈ అంశాలు తప్పనిసరిగా ప్రతి వ్యక్తికీ మారుతూ ఉంటాయి—ఎందుకంటే స్వభావంలో లేదా వాతావరణంలో ఏ ఇద్దరూ సమానం కాదు. ప్రతి ఒక్కరు తమ లెక్కింపులో ప్రార్థన ద్వారా ప్రభువుతో పొందిన సహవాసం మరియు సాన్నిహిత్యం వల్ల కలిగిన ప్రయోజనాలను బేరీజు లేదా తూకం వేసుకోవాలి; మరియు తన ఆధ్యాత్మిక ఆసక్తులకు సంబంధించిన ఈ అంశాన్ని రాబోయే సంవత్సరంలో ప్రయోజనకరంగా విస్తరించుకోవచ్చో లేదో నిర్ణయించుకోవాలి.

ప్రతి ఒక్కరు తాను ప్రభువుతో మాట్లాడటానికి ఎంత సమయం గడిపారో మాత్రమే కాకుండా, ప్రభువు స్వరాన్ని వినడానికి— అనగా

లేఖనాలను పరిశోధించడంలో; వ్యక్తిగతంగా తన విషయమై, సంఘము మరియు లోకము విషయమై దైవిక చిత్తమును, దైవిక ప్రణాళికను తెలుసుకోవడానికి ఎంత సమయం గడిపారో కూడా ఆలోచించాలి. ప్రభువు స్వరాన్ని వినడం అనే ఈ విషయంలో, ప్రభువు తన సహోదరుల ద్వారా, కుటుంబ సభ్యుల ద్వారా, క్రీస్తు యొక్క ఏక శరీరంలోని అవయవాల ద్వారా ఏర్పాటు చేసిన బైబిలు అధ్యయన సహాయాలను కూడా లెక్కలోకి తీసుకోవాలి; దేవుడే శరీరంలో వివిధ అవయవాలను తనకిష్టమైన రీతిలో అమర్చాడని, మరియు ఆ అవయవాలను ఒకరినొకరు ఆశీర్వదించుకోవడానికి, సంఘాన్ని క్షేమాభివృద్ధి చేయడానికి, అతి పరిశుద్ధమైన విశ్వాసంలో దానిని నిర్మించడానికి ఏర్పాటు చేశాడని అపొస్తలుడు చెప్పిన మాటను గుర్తుంచుకోవాలి. నిజమే, అపొస్తలులు అందరి కంటే ముందుగా, ముఖ్యులుగా నియమించబడ్డారు, కాబట్టి, వారి బోధలు అత్యున్నతమైనవని మనం పరిగణించాలి; మరియు ఇతర బోధలన్నీ అపొస్తలుల మరియు ప్రవక్తల సాక్ష్యాలతో ఏకీభవిస్తున్నాయో లేదో పరీక్షించబడాలి.

**ఎవరైనా, లెక్క చూసుకున్నప్పుడు, తాము ఆశించినంత మంచి ప్రగతిని సాధించలేదని లేదా బహుశా తమ చుట్టూ ఉన్న మరికొందరి కంటే ఇరుకు మార్గంలో తక్కువ పురోగతిని సాధించారని గుర్తిస్తే, ఈ ప్రగతి వైఫల్యం కృపలోను, జ్ఞానంలోను మరియు ప్రేమలోను ఎదగడానికి దేవుడు నియమించిన సాధనాలను—అనగా వాక్యాన్ని మరియు సహోదరత్వాన్ని—ఉపయోగించడంలో జరిగిన వైఫల్యం వల్ల ఎంతవరకు సంభవించిందో వారు ఆలోచించాలి.** ఒకవేళ పురోగతి ఆశించినంత గొప్పగా లేకపోతే, మరొక అంశాన్ని పరీక్షించండి:



- సత్యాన్ని సేవించడంలో మీరు సాధ్యమైనంత చురుకుగా ఉన్నారో లేదో చూడండి.


- మీరు మీ పూర్తి జీవితాన్ని ప్రభువుకు అంకితం చేశారని, మరియు ఆయన నిర్దేశం ప్రకారం అది ఆయన సహోదరులైన సంఘం ప్రయోజనం కోసం అర్పించబడాలని, బలి ఇవ్వబడాలని, సమర్పించబడాలని ఆలోచించండి.

- గడిచిన సంవత్సరంలో మీ ప్రాణాన్ని పణంగా పెట్టడం లేదా అర్పించడం అనే ఈ విషయంలో మీరు నమ్మకంగా ఉన్నారో లేదో ఆలోచించండి, లెక్కించండి, సరిచూసుకోండి **(consider, count, reckon)**—మీ సామర్థ్యం మేరకు క్రీస్తు శరీరమైన సంఘానికి సేవ చేయడంలో మీరు నమ్మకంగా ఉన్నారో లేదో గమనించండి. నీళ్లు పోయువాడు తాను కూడా నీళ్లు పొందుతాడనేది ప్రభువు ఏర్పాటులో ఒక భాగమని గుర్తుంచుకోండి; ఇతరులకు సత్యాన్ని అందించే వాడు, ప్రభువు కృప మరియు సత్యపు బల్ల వద్ద తన కోసం మరింత సమృద్ధిగా పొందుకోగలడు.

# సరైన లెక్కింపు, మూల్యాంకనం మొదలైన వాటికి ఉదాహరణలు

## EXAMPLES OF PROPER COUNTING, VALUATION, ETC.

మన లెక్కింపులో ప్రేరణ పొందిన అపొస్తలుల నుండి కొన్ని సూచనలు మరియు సలహాలు తీసుకుందాము; వారు విషయాలను మరియు సంగతులను ఎలా లెక్కించారో గమనిద్దాము—ఏ విషయాలను లాభం ఖాతాలో, మరియు ఏవి నష్టం ఖాతాలో వేశారో చూద్దాము. అపొస్తలుడైన పౌలు మాటలను ఆలకించండి: **"నా [భూసంబంధమైన] ప్రాణమును నాకెంత మాత్రమును ప్రియమైనదిగా [విలువైనదిగా, అమూల్యమైనదిగా] ఎంచుకొనుట లేదు"** (అపొస్తలుల కార్యములు 20:24). మరలా, **"నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును [భూసంబంధమైనవి] నష్టముగా ఎంచుకొనుచున్నాను. "** (ఫిలిప్పీయులకు 3 : 8 ) . **భవిష్యత్తు మహిమలు, ప్రస్తుత కాలంలో కలిగే కొంత నష్టానికి, తగినవని మాత్రమే పౌలు అంచనా వేయలేదు, కానీ క్రీస్తును గురించిన జ్ఞానము (ఆయన ద్వారా మన పట్ల దేవుని కృపను గూర్చిన జ్ఞానం, మరియు గొప్ప బహుమతి కోసం పందెంలో పరుగెత్తే జ్ఞానం మరియు తత్ఫలితంగా వచ్చే అవకాశాలతో సహా)—మాత్రమే ఆ ధరకు తగినదని ఆయన**




**భావించాడు; ఈ జ్ఞానాన్ని ( మరియు దాని అవకాశాలను) సంపాదించడం కోసం సమస్తాన్ని కోల్పోవడం ఒక గొప్ప లాభం (bargain) అని ఆయన అంచనా వేశాడు. మనకు ఈ మంచి ఆస్తి ఉంటే దేవునికి కృతజ్ఞతలు తెలుపుదాము—అదే, క్రీస్తును గూర్చిన జ్ఞానం— ఆయన స్వభావం గురించిన జ్ఞానం మరియు దాని పట్ల గాఢమైన ప్రశంస, ఆయన కేంద్రంగా ఉన్న ప్రణాళిక గురించిన జ్ఞానం—దీని కోసం మనం కోల్పోయిన భూసంబంధమైన మేలులు ఏవైనప్పటికీ;** మనకు ఈ జ్ఞానం ఉంటే, ఆయన మనకు అమూల్యమైనవాడైతే, మనం ఈ రోజు ధనవంతులము, దేవునికి స్తోత్రం! అదే అపొస్తలుడు కొనసాగిస్తూ, తాను ఇప్పటికే సమస్తమును నష్టపోయాడని మరియు తాను "క్రీస్తును సంపాదించుకొని ఆయనయందు ఉన్నట్లు కనబడుటకు"—అనగా ఆయన శరీరంలో ఒక అవయవముగా ఉండుటకు—వాటిని "పెంటగా ఎంచుకొనుచున్నాను" అని చెప్పాడు.

ఎలా లెక్కించాలి అనేదానికి మరో సూచన అపొస్తలుడైన యాకోబు మాటలలో కనిపిస్తుంది: **"నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి."** మొదలైనవి. **(యాకోబు 1:2, 3). నిస్సందేహంగా, ప్రతి ఒక్కరూ ఒక సంవత్సరం వెనక్కి తిరిగి చూసుకుంటే, మన మార్గంలో అనేకమైన ఉచ్చులు మరియు శోధనలు ఉన్నట్లు మనం చూస్తాము. కొన్నిటిపై, ఎటువంటి సందేహం లేకుండా, మనం సులభంగానే విజయాలు సాధించాము; మరికొన్నిటిని బహుశా తీవ్రమైన పోరాటంతో జయించాము; ఇంకా కొన్ని బహుశా పాక్షిక విజయాలు మాత్రమే—అవి పాక్షికంగా ఓటములు మరియు పాక్షికంగా మన శత్రువుకు విజయాలుగా ఉన్నాయి.**

**ఈ శోధనలు మనకు ఏమి తెచ్చాయి? వాటి విలువ ఏమిటి?**
అపొస్తలుడు సూచించినట్లుగా, వాటి ఒక విలువ సహనం (forbearance) అనే పాఠం. మనం ఇంకా శిక్షణ కాలంలో, పరీక్షా కాలంలో ఉన్నామని అవి మనకు నిరూపించాయి; — ప్రభువు పట్ల మన విధేయతను మరియు ఆయన అర్హత ద్వారా ఆయన రాజ్యంలో పాలుపంచుకోవడానికి మన యోగ్యతను ప్రదర్శించడానికి ఇవి తోడ్పడతాయి. నిస్సందేహంగా, పరీక్షలన్నీ ముగిసిపోవాలని మరియు జయించువారి మధ్య మనకు ఒక స్థానం లభించాలని మనమందరం తరచుగా కోరుకుంటాము; అయితే ఓర్పు, విశ్వాసం మరియు నమ్మకం మన హృదయాలలో శుద్ధి చేసే పనిని చేసి, మనలను మృదువైన వారుగా, ఇష్టపూర్వకమైన వారుగా మరియు ప్రభువుకు విధేయులుగా మారుస్తాయి. ఆ మంచి పని కొనసాగనివ్వండి.

- **మన శోధనలు మనకు ఏ రకమైన పాఠాలను నేర్పినా, అవి మనకు ప్రయోజనకరంగా ఉంటే మనం సంతోషిద్దాము—**
- **అవి మన స్వభావాన్ని (character) మరింత దృఢంగా మార్చడానికి, సత్యం మరియు నీతి పట్ల మనల్ని మరింత స్థిరంగా ఉంచడానికి, మన స్వంత బలహీనతల పట్ల మనకు మరింత అవగాహన కల్పించడానికి మరియు వాటి పట్ల మరింత జాగ్రత్తగా ఉండేలా మనల్ని సిద్ధపరిచినట్లయితే మనం సంతోషిద్దాము.**

- **పాక్షిక విజయాలకు మాత్రమే దారితీసిన ఆ పోరాటాలు కూడా బహుశా మనకు ప్రయోజనకరంగానే ఉండి ఉండవచ్చు. మన బలహీనతలకు వ్యతిరేకంగా లేదా అపవాది (Adversary) కల్పించే ఆటంకాలకు వ్యతిరేకంగా మనం ఎంత నిజాయితీగా పోరాడామో, దానికి తగిన నిష్పత్తిలో అది నిశ్చయంగా**



**ప్రయోజనకరమే. మనం పూర్తిగా విఫలమైన విషయాలలో కూడా, ఆ ఫలితం మన స్వభావాన్ని దృఢపరచడానికి, ఆ దిశలో మళ్ళీ గొప్ప ఉత్సాహంతో ముందుకు సాగాలనే సంకల్పాన్ని స్థిరపరచడానికి దారితీయవచ్చు; మరియు ప్రార్థనలో ప్రభువు సన్నిధిలో హృదయపూర్వక వినయానికి దారితీస్తుంది, ఇది మనం కృపాసనాన్ని మరొకసారి స్మరించుకునేలా చేస్తుంది, తద్వారా శోధన కలిగిన ప్రతి క్షణంలోనూ మనం అక్కడికి పరుగెత్తి మనకు అవసరమైన సహాయాన్ని పొందవచ్చు.**

అపొస్తలుడైన పౌలు తన ఖాతాను ఈ క్రింది విధంగా సంగ్రహించి, లెక్కను సరిసమం చేశాడు: **"మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచు చున్నాను."** అనగా విశ్వాసులలో. **(రోమీయులు 8 : 1 8 )**. మన లెక్కింపులో, ఈ సంవత్సరపు మన ఖాతాలో, మనం అనుభవించిన శ్రమలను కూడా అదే విధంగా లెక్కిద్దాము; అవి కొన్నైనా లేదా అనేకమైనా, చిన్నవైనా లేదా పెద్దవైనా—క్రీస్తు నిమిత్తము, నీతి నిమిత్తము, సత్యము నిమిత్తము మనం ఏమి అనుభవించినా సరే, — వాటియందు

సంతోషిద్దాము. మరియు రాబోయే సంవత్సరంలో ఈ అన్ని విషయాలలో మరిముఖ్యంగా నమ్మకంగా ఉండటానికి ప్రయత్నిద్దాము, **తద్వారా క్రీస్తు నామము కోసం, ఆయన కార్యము (cause) కోసం మరియు ఆయన సహోదరుల కోసం ఇంకా మరికొంత శ్రమపడే ఉన్నతమైన విశేషాధికారమును (high privilege) మనం పొందుకోవాలి.**





**ఈ సంవత్సరపు ఖాతాలోని లాభనష్టాలను మనం లెక్కించుకుంటున్నప్పుడు, మనమందరం పశ్చాత్తాపపడాల్సిన లోపాలు ఉన్నప్పటికీ, అపొస్తలుడు పేర్కొన్నట్లు: దుష్టత్వానికి సంబంధించిన ఒక అంశం (one item of evil) మనలో ఎవరికీ లేనందుకు కృతజ్ఞతతో ఉందాం; అదేమిటంటే, మనలో ఎవరము కూడా "తాము పరిశుద్ధపరచబడటానికి కారణమైన నిబంధన రక్తమును అపవిత్రమైన [సాధారణమైన] దానిగా ఎంచుటలేదు."**

**దేవునికి స్తోత్రం, మనం ఇప్పటికీ క్రీస్తు యొక్క అమూల్యమైన రక్తమును విలువైనదిగా ఎంచుతున్నాము;** మన స్వంత యోగ్యత లేదా అర్హత వల్ల కాకుండా, మనలను ప్రేమించి తన అమూల్యమైన రక్తంతో మనలను కొన్న ఆయన ద్వారానే మనం అంగీకరించబడ్డామనే వాస్తవాన్ని మనం ఇప్పటికీ గుర్తిస్తున్నాము. ఓ, మన అనుభవంలోని ఈ ఒక్క అంశంలోనే మనం ఎంతగానో కృతజ్ఞత కలిగి ఉండాలి, వెనక్కి తిరిగి చూసినప్పుడు, మన మార్గంలో ఒడిదుడుకులు (vacillations) లేదా తప్పటడుగులు (slips) లేదా జారిపోవడాలు (slidings) ఉన్నట్లు మనం గమనించినప్పటికి! ఆయన కృప ద్వారా మనం ఇంకా ఇలా ఉన్నందుకు, మన ముందు ఉంచబడిన పందెంలో, యేసును మన మాదిరిగా చూస్తూ, నూతన ఉత్సాహంతో మరియు ఓర్పుతో, పట్టుదలతో పరుగెత్తే అవకాశం మనకు ఇంకా ఉన్నందుకు, మనం ప్రభువుకు ఎంతగానో కృతజ్ఞతలు చెప్పాలి.

## ప్రభువు మన గురించి ఎలా లెక్క చూస్తున్నాడు

## HOW THE LORD IS ACCOUNTING RESPECTING US

చివరగా, ఈ విషయాల గురించిన మన లెక్కింపులో, ప్రభువు ఈ విషయాలను ఎలా లెక్కిస్తాడనే ఆయన ప్రకటన నుండి ధైర్యం పొందుదాము మరియు మనం కూడా తదనుగుణంగా లెక్కిద్దాము. అపొస్తలుడు స్వయంగా ఇలా చెప్పాడు, **"... తన పరిచర్యకు నియమించి నమ్మకమైన వానిగా ఎంచినందుకు, నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనై యున్నాను." (1 తిమోతి 1:12, 13).** ఆహా, **[R3002 : పేజీ 133]** అవును, మన ప్రతి మాటను, ప్రతి క్రియను ప్రభువు

ఎరిగినప్పటికీ, ఆయన మన మాటలు, మన క్రియల కంటే భిన్నమైన వారిగా, అంతకంటే శ్రేష్ఠమైన వారిగా మనల్ని పరిగణిస్తున్నారని తెలుసుకోవడం మనకు ఎంతటి ధన్యకరమైన సంతృప్తినిస్తుంది! మన మాటలు ఎల్లప్పుడూ మన హృదయాలలోని పూర్తి భావాలను వ్యక్తపరచవు; మన ప్రవర్తన సరైన ప్రమాణ స్థాయికి చేరుకోదు: మాటలు మాట్లాడిన తర్వాత మరియు క్రియలు చేసిన తర్వాత—బహుశా మన శక్తినంతటిని ఉపయోగించి చేసినప్పటికీ—అవి దేవుని మహిమ విషయంలోనూ, మరియు మన స్వంత ఆదర్శాల, కోరికల మరియు ప్రయత్నాల విషయములలోనూ తక్కువగా ఉన్నాయని మనం గ్రహిస్తాము. అలాంటప్పుడు, మన అసంపూర్ణమైన పని క్రీస్తు ద్వారా దేవునికి అంగీకారయోగ్యం అవుతుందని; ప్రభువు మనలను మన ఉద్దేశాలను బట్టి, మన సంకల్పాలను (చిత్తమును) బట్టి లెక్కిస్తాడని తెలుసుకోవడం మనకు ఎంతటి ఉపశమనాన్ని ఇస్తుంది. ఆయన నామానికి స్తుతి కలుగును గాక! మన అసంపూర్ణతలు మన విమోచకుని పరిపూర్ణత మరియు బలి ద్వారా కప్పబడేటటువంటి ఆయన కృపాపూర్వకమైన ఏర్పాటు లేకపోయి ఉంటే, మరియు మన హృదయాల ఉద్దేశాలను, కోరికలను బట్టి మన పనులు అంగీకరించబడకపోయి ఉంటే, ఆయన ఆమోదించే అటువంటి పరిపూర్ణత ప్రమాణాన్ని చేరుకుంటామనే నిరీక్షణ మనకు ఉండేది కాదు.

**అపొస్తలుడు తన క్రియలను బట్టి కాకుండా, తన ఉద్దేశాలను బట్టి ప్రభువు తనను లెక్కించినందుకు మరియు తాను పరిచర్యకు యోగ్యుడిగా ఎంచబడ్డానని అపొస్తలుడు సంతోషించాడు. మనము కూడా అదే విధంగా సంతోషిద్దాము,**



మరియు "పరిచర్య" (ministry) అనే పదానికి సేవ అని, "పరిచారకుడు" (minister) అనే పదానికి సేవకుడు అని అర్థమని గుర్తుంచుకుందాము. రాజవంశంలోని యాజక సమూహమంతా, దేవుని యెడల నిజమైన సమర్పణ కలిగిన సంఘమంతా (all of the truly consecrated Church of God) దేవునికి మరియు ఒకరికొకరు పరిచారకులుగా, సేవకులుగా ఉన్నామని మనం గుర్తుంచుకుందాము. ప్రభువు మనందరినీ పరిచర్యలో ఉంచాడు; ప్రభువు నామమును గౌరవించడంలో మరియు ఆయన నీతిని ప్రకటించడంలో ఆయన పట్ల దయ మరియు ప్రేమతో కూడిన పరిచర్య మరియు సేవ ఉన్నది; అలాగే, సహోదరుల వివేచన కళ్లను తెరిపించడంలోనూ మరియు ప్రభువు స్వభావం యొక్క పొడుగు, వెడల్పు, ఎత్తు, లోతులను వారు అభినందించేలా (గ్రహించేలా) చేయడంలోనూ వారి పట్ల ఒక పరిచర్య ఉన్నది. ఈ పరిచర్యలో మన ప్రతి ఒక్కరికీ భాగం ఉంది, మరియు ఇది ఒక గొప్ప విశేషాధికారం. ఇది ఒక పరిచర్య లేదా సేవ, ఒకవేళ దీనిని నిర్లక్ష్యం చేస్తే, **[R3002 : పేజీ 134]** లేదా ఎంత మేరకు నిర్లక్ష్యం చేస్తే, దానికి అనుగుణంగా ఆధ్యాత్మిక ప్రగతిలో మరియు స్వభావంలో (character) మనకు నష్టం కలుగుతుంది. ఈ విశేషాధికారాన్ని ఒక విలువైన ఆస్తిగా మనం ఎంచి, కొత్త సంవత్సరంలోకి తీసుకు వెళ్ళి, మన రాజు యొక్క సేవలో మునుపటి కంటే ఎక్కువ శ్రద్ధతో ఉపయోగిద్దాము.



అపొస్తలుడు థెస్సలొనీకలోని సంఘానికి రాస్తూ (**2 థెస్సలొనీకయులకు 1:5**), "దేనికొరకు మీరు శ్రమపడుచున్నారో ఆ దేవుని రాజ్యమునకు మీరు యోగ్యులని యెంచబడు నిమిత్తము,..." అని చెప్తున్నాడు. ఆహా, అవును; ఇది ప్రభువు లెక్కింపునకు సంబంధించిన మరియొక అంశమని ఇది తెలియజేస్తుంది. దేవుని రాజ్యానికి మనం యోగ్యులము కాము. ఏ మానవుడు యోగ్యుడు కాదు; కానీ ప్రభువు తన నమ్మకస్థులను (faithful) యోగ్యులుగా ఎంచాలని ఉద్దేశిస్తున్నాడు. ఆయన తన స్వంత గొప్ప ప్రాయశ్చిత్త బలియాగపు (own great atonement-sacrifice) అర్హత ద్వారా దీనిని చేయుచున్నాడు, ఇది మన పరిపూర్ణ నీతి క్రియలకు బదులుగా మన చిత్తాన్ని, మన ఉద్దేశాలను అంగీకరించడానికి అనుమతిస్తుంది. ఈ ఉదారమైన లెక్కింపును (generous accounting) బట్టి దేవునికి కృతజ్ఞతలు! ఇది మనల్ని ప్రోత్సహించును గాక, మరియు మన ప్రభువు ద్వారా ఈ విధంగా రాజ్యానికి తగినవారుగా ఎంచబడేవారు, దాని కోసం ఎంతో కొంత శ్రమను అనుభవించేవారై ఉంటారని అపొస్తలుడు చెప్పిన ప్రకటనను మనం గుర్తుంచుకుందాము. కాబట్టి, మనం దైవిక వాక్యము మరియు ప్రణాళిక ప్రకారం, రాజ్యము నిమిత్తము శ్రమపడటానికి సహేతుకమైన (reasonable), హేతుబద్ధమైన లేదా వివేకవంతమైన రీతిలో (rational manner) ప్రయత్నిద్దాము.

మనం బుద్ధిహీనమైన పనులు చేయడం ద్వారా, బుద్ధిహీనమైన రీతిలో శ్రమలను వెతుక్కోకూడదు. మన ప్రభువు విషయంలో కానీ, అపొస్తలుల విషయంలో కానీ మనకు అలాంటి ఉదాహరణ ఏదీ లేదు. మనం అమరవీరులుగా చనిపోవాలని లేదా శారీరక హింసను అనుభవించాలని కూడా అవసరం లేదు. బహుశా మన శ్రమల పరిధి మన మనోభావాలు

గాయపడటమే కావచ్చు, ఎప్పుడంటే—**"దుష్టక్రియలు చేయువారు... ఒకడు కత్తికి పదును పెట్టునట్లు వారు తమ నాలుకలకు పదును పెట్టుదురు. యథార్థవంతులను కొట్టవలెనని చాటైన స్థలములలో చేదు మాటలను బాణములుగా సంధించుదురు."** (కీర్తన 64:3). బహుశా మన శ్రమలు దీనికంటే తక్కువగా కూడా ఉండవచ్చు, అపొస్తలుడు వివరించినట్లుగా (హెబ్రీయులకు 10:33-35): **"(IRV) హింసల, అవమానాల వల్ల మీరు బహిరంగంగా అపహాస్యానికి గురయ్యారు. మరో వైపు అలాంటి వేదన అనుభవించిన వారితో మీరు భాగస్వాములయ్యారు."** ప్రభువు నిమిత్తమును, సత్యము నిమిత్తమును మరియు సహోదరుల తోటి సహవాసములోను ఇప్పటి వరకు మనం ఈ విధంగా కొంచెం శ్రమపడే ఆధిక్యతను పొందుకున్నందుకు సంతోషిస్తూ, ఈ మంచి ఆస్తిని నూతన సంవత్సరంలోకి తీసుకువెళ్లాలని నిశ్చయించుకుందాము; "కాబట్టి, మీ ధైర్యమును (confidence) విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును." అన్న అపొస్తలుని మాటలను మనం గమనిద్దాము. తన వాగ్దానాల ప్రకారం



మనం తనను నమ్మాలని దేవుడు కోరుకుంటున్నాడు మరియు అటువంటి విశ్వాసానికి ఆయన ప్రతిఫలమిస్తాడు.

ఆధ్యాత్మిక లెక్కింపుకు సంబంధించిన ఈ హెచ్చరికను అపొస్తలుని మాటలతో మనం ముగిద్దాము: **"మీలో కలుగు ప్రతి యాలోచనను, విశ్వాసయుక్తమైన ప్రతి కార్యమును బలముతో సంపూర్ణము చేయుచు, మన దేవుడు తన పిలుపునకు మిమ్మును యోగ్యులుగా ఎంచునట్లు మీ కొరకు ఎల్లప్పుడును ప్రార్థించుచున్నాము." (2 థెస్సలొనీకయులకు 1:11, 12).** ప్రభువునందు ప్రియులారా, మీ కోసం మా ప్రార్థన ఇదే; మరియు మా కోసం మీ ప్రార్థన కూడా ఇదే అని మేము నమ్ముతున్నాము. ఈ సువార్త యుగపు గొప్ప ఉన్నత పిలుపునకు—అనగా రాజ్యములో ఆయన కుమారునితోటి ఉమ్మడి వారసులుగా ఉండటానికి—ప్రభువు మనలను యోగ్యులుగా ఎంచడం కంటే మనం ఇంకేమి అడగగలము? ఆయన మనల్ని ఏ నిబంధనల మీద యోగ్యులుగా లెక్కిస్తాడో అనే విషయంలో ఆయన హామీ మనకుంది. ఆ నిబంధనలు నిజంగా చాలా సహేతుకమైనవని (reasonable) మనం గ్రహిస్తున్నాము; ఆ నిబంధనలకు అనుగుణంగా మనం చేసే త్యాగము, ప్రభువు పట్ల మరియు ఆయన కార్యము (cause) పట్ల మనం సరైన ఉత్సాహంతో నిండి ఉన్నంత వరకు, వాస్తవానికి మనకు కేవలం నష్టముగా మరియు మాలిన్యముగా (dross) మాత్రమే ఉంటాయి. ఇక ఇప్పుడు అపొస్తలుని మాటలను గమనిద్దాము, మన పరలోకపు తండ్రి మనం పొందుకోవాలని పిలిచిన ఈ మంచి విషయాలు—క్రీస్తునందు ఆయన కృపాపూర్వకమైన నిబంధనల ప్రకారం మనం వాటిని పొందుకోవడానికి యోగ్యులమని నిరూపించుకోవలసినవి—ఆయన మనకు ఏదో ఇష్టం లేనట్లుగా (grudgingly) ఇస్తున్నవి కావు, కానీ ఆయన ఎంతో

సంతోషంతో అనుగ్రహిస్తున్న విషయాలై ఉన్నాయి. బహుశా, మనలో ప్రతి ఒక్కరం ఏదో ఒక సమయములో, ప్రభువు వాక్యం యొక్క తప్పుడు వివరణల ప్రకారం, మన పరలోకపు తండ్రి చల్లగా మరియు హృదయం లేనివానిగా లేదా నిర్దాక్షిణ్యంగా, అనేక ఆశీర్వాదాలను ఇవ్వడానికి ఇష్టపడడని మరియు వాటిని చాలా కొద్దిమందికి మాత్రమే ఇస్తాడని, అది కూడా యేసు ద్వారా బలవంతం చేయబడటం వల్ల ఏదో ఇష్టం లేని రీతిలో (grudging manner) ఇస్తాడని మనం అనుకున్నాము; మరియు అత్యధిక ప్రజల కోసం, వారు నిత్యకాలం దుఃఖంలో ఉండేలా దయ్యాలకు అప్పగించబడాలని ఆయన ముందుగానే నిర్ణయించాడని భావించాము. మన వివేచన కళ్లను మరింత స్పష్టంగా తెరిచినందుకు దేవునికి కృతజ్ఞతలు, దీని ద్వారా ఇప్పుడు మనం ఆయనను మన తండ్రిగా తెలుసుకోగలుగుతున్నాము మరియు ఆయన అద్భుతమైన ప్రణాళికను కొంత మేరకు అభినందించగలుగుతున్నాము లేదా గ్రహించగలుగుతున్నాము!

**మరియు, మన స్వంత భాగానికొస్తే, మనం పిలువబడిన ఈ కృపాపూర్వకమైన విషయాలన్నీ "ఆయన మంచితనము యొక్క సంపూర్ణ సంతోషం" అని మన హృదయాలలో నిశ్చయించుకుందాము. మనం ఇంకా పాపులముగా, అపరిచితులముగా, పరాయివారముగా, విదేశీయులముగా ఉన్నప్పుడే దేవుడు మనల్ని ప్రేమించినట్లయితే, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా ఆయనతో సంబంధంలోకి వచ్చినప్పటి నుండి ఆయన మనల్ని మరిముఖ్యముగా ప్రేమిస్తున్నాడని గుర్తుంచుకుంటూ, మంచి ధైర్యంతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడదాము; ఎందుకంటే మనం శరీరానుసారంగా కాక,**

ఆత్మానుసారంగా నడవడానికి ప్రయత్నిస్తున్నాము; ఆయన ప్రియ కుమారుడైన మన ప్రభువు యొక్క పోలికలుగా ఉండటానికి ప్రయత్నిస్తున్నాము; మరియు ఆయన పరిశుద్ధాత్మ ద్వారా మనం జన్మించాము. నిజంగానే, విశ్వాసం ధైర్యంగా ఇలా చాటిచెప్పవచ్చు,

**"సమస్తమును మనవే, ఎందుకంటే మనం క్రీస్తు వారము మరియు క్రీస్తు దేవునివాడు!"**

ఆమెన్



BIBLE STUDENTS
Food for New Creature